
*ఎదుటి మనిషిమీద తమాషా కోసం పందెం వేసుకుని కథలల్లితే, అసలు కథ ఎలా వుంటుంది?*

# పందెం



## పాలకూర సీతాలత

వె్రము మద్రాసు సెంట్రల్ స్టేషన్లో అడుగు పెట్టేసరికే టైము నాలుగయ్యింది. ఈ ఆలస్యానికి కారణం మా లలితే. పుట్టిమొద్దు అన్ని పనులూ ఆలస్యమే. బస్సు దాటిపోతుందని హెచ్చరిస్తే హడావుడిపడటం మానేసి. "తర్వాత బస్సుకు వెళ్ళవచ్చులే" అంటుంది.

మా కోచ్ వెతుక్కుని. సీట్ల నెంబర్లు చూసుకుని సామాను సర్దుకుని కూర్చుని చుట్టూ చూశాను. ఇంకా ఎవరెవరు వున్నారా అని. బేగ్‌లోంచి 'ఆంధ్రజ్యోతి' తీసి చదవడం మొదలుపెట్టింది లక్ష్మి. అదొక పుస్తకాల పురుగు. నేను. లక్ష్మి. లలిత తిరుపతిలో ఎమ్మే చదువుతున్నాం. మా క్లాస్‌మేటు. క్లోజ్ ఫ్రెండ్ అయిన లావణ్య పెళ్ళికి ఇలా మద్రాసు వచ్చాం. ఆ పెళ్ళి తర్వాతే సెలవలు రావడంవల్ల ఇలా ఇక్కడినుంచే మా వూరు హైద్రాబాద్‌కు బయలుదేరాం. లలితది కూడా హైద్రాబాదే. లక్ష్మిది మాత్రం విజయవాడ. కానీ ఈసారి మాతోపాటు తిన్నగా హైదాబాద్ వస్తోంది. ఓ వారం రోజులు ఊరు చూద్దామని. ఇదివరకు మా నాన్నగారు నెల్లూరులో పని చేసేవారు బ్యాంకు ఆఫీసరుగా. ఆ తర్వాత హైద్రాబాదు బదిలీ అయింది. గతంలో తిరుపతిలో చదువుకుంటూ వారానికీ. రెండు వారాలకీ నెల్లూరు వస్తూండేదాన్ని.

నేను. లావణ్య. లక్ష్మి. లలిత బాగా దగ్గరయ్యాం. ఒకే గ్రూపు చదువుతుండటం ఒక కారణం కావచ్చు కానీ. మా మేడమ్ మాత్రం మా నల్గురి పేర్లూ "ల"తో ఆరంభం కావటమే దానికి కారణమని అనేవారు.

మా లావణ్య చదువు మధ్యలోనే పెళ్ళి చేసుకుందుకు కారణం లేకపోలేదు. వాళ్ళ బావతో ఆమె పెళ్ళి ఎప్పుడో నిశ్చయం అయింది. లావణ్యకు కూడా ఇష్టమే. అతను వచ్చే నెలలో ఉద్యోగ రీత్యా "మలేషియా" వెళ్ళిపోతున్నాడు. లావణ్య చదువు అయిపోగానే. తనూ వెళ్ళిపోతుంది. అక్కడకు వెళ్ళేముందే పెళ్ళి జరిగిపోవాలని పెద్దలు పట్టు పట్టటం. వాళ్ళ బావకూడా ఎంత త్వరగా పెళ్ళి చేసుకుందామా అని ఆత్రంగా వుండటం వల్ల ఈ పెళ్ళి జరిగిపోయింది.

"లతా!" అంటూ లలిత నా భుజాన్ని పొడిచేదాకా అలా ఆలోచనలలో వే వున్నాను. "ఏమిటే!" అని కళ్ళతోనే అడుగుతూ కిటికీ దగ్గరకు సర్దుకున్నాను.

"ఏం లేదు! అలా జరగమని చెబుదామనే!" అంది లలిత.

మేం ముగ్గురమూ ఒక పొడుగు సీట్లో కూర్చున్నాం. మా ఎదురుగా ఒక అరవ కుటుంబం కూర్చుని వుంది. కుటుంబం అంటే ఓ అరవై ఏళ్ళ పెద్దమనిషి. ఓ పాతిక సంవత్సరాల స్త్రీ. చేతిలో ఓ నాల్గు నెలల బిడ్డతో.

వాళ్ళిద్దరూ అరవంలో మాట్లాడేసుకుంటున్నారు. నేను పరీక్షగా వినటంలేదు గానీ. అరవం కొంచెం తెల్సుగనుక అర్థం చేసుకోగలను. కానీ వినవల్సిన అవసరం ఏమీలేదు గనుక కిటికీలోంచి చూస్తూ కూర్చున్నాను. రోజంతా రైల్లో గడపడం బోరే అయినా తప్పదు. మా లలిత అలా కూర్చునే కునుకు తీయాలని ప్రయత్నిస్తోంది. లక్ష్మి పుస్తకంలో నిమగ్నమైవుంది. ఏ పనీ చెయ్యకుండా వున్నది నేనే. మనసుకి

## ఇంద్రజాలం:

# తీయని పచ్చడి తింటూంటే హాయీ!

తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు తెల్ప డానికి మేమందరం స్నేహితులైన వీణం సత్యనారాయణరావుగారింటికి వెళ్ళాం. మా పతాలం వస్తుందని ఊహించిన ఆయన శ్రీమతి మా కోసం ముందుగానే గాజు గ్లాసులు ట్రేలో ఉంచి, జస్టేమినిట్ అంటూ లోనికి వెళ్ళి స్టీలు పాత్రలో ఉన్న ఉగాది పచ్చడి తీసుకుని వచ్చి ప్రతి గ్లాసులోనూ వేశారు. ధ్యాంక్స్, సిస్టర్ అంటూ అందరం గ్లాసులు చేతిలోకి తీసుకుని టేస్ట్ చేశాము. దానిలో వేప పువ్వు చేదు, క్రొత్త చింతపండు పులుపు, మామిడి ముక్కల పులుపు, చెరుకు ముక్కలు, అరటిపండు ముక్కలు కనిపించాయిగాని, బెల్లం కలిపినట్లుగాని, కనీసం బ్లాక్‌లోకొన్న పంచదారైనా కలిపినట్లుగాని సూచనలేవీ కన్పించలేదు. ఆవిడగారు ఉగాది పచ్చడి చెయ్యడంలో ఎక్స్‌ఫర్ట్ – కాని



ఈ రోజు పచ్చడిలో తీపి లేకుండా చేశారేమిటి అని అడిగాను. జస్ట్‌ఫర్ ఫన్ అంటూ చేతిలో ఉన్న స్పూన్‌తో అన్ని గ్లాసులను స్టర్రింగ్‌చేసి నౌయుకెన్ హేవిట్ అన్నారు ఈసారి వెంకటేశ్ రుచి చూసి మామయ్యాచాలా అద్భుతంగా వుంది అన్నాడు. వెంటనే మేమందరం రుచి చూశాం. మొదట ఆ పచ్చడి అంతా ఎలా తినాలా అని భయపడిన మేము ఆ టేస్ట్‌కి ఆశ్చర్యపోయామంటే నమ్మండి. "చెల్లాయి ఎప్పటినుంచీ మొదలుపెట్టావమ్మా నీ యంద్రజాలం" అన్న నాప్రశ్నకు "నేను మొదలు పెట్టడమేమిటన్నయ్యా – నేను నీ చెల్లెల్నిగదూ" అని జవాబిచ్చిన శ్రీమతి వి. ఎస్. ఎన్. రావుగారి సమయస్ఫూర్తిని మనసారా అభినందించాం.

ప్రతి గ్లాసులోనూ స్వీటెనర్ ఒక్కొక్క డ్రాప్ వేసి ట్రేలో ముందుగానే వుంచారు. స్టీలు పాత్రలోని పచ్చడి అన్ని గ్లాసులలోనూ వేశారు. ముందు టేస్ట్ చేసినపుడు స్వీటెనర్ గ్లాసు అడుగున వున్నది కాబట్టి, తియ్యగా అన్పించలేదు-తర్వాత స్పూన్‌తో స్టర్రింగ్ చెయ్యడంవలన ఉగాది పచ్చడిలో తీపిని రుచి చూడగలిగాం. ఇటీజ్ వెరి ఎకనమికల్ టూ!!

**–పెమ్మరాజు దినకర్, గణేష్**

---

ఏదో పని చెప్పాలిగనుక ఏదైనా కథ సృష్టించడం కోసం ఆలోచించసాగాను. నేను కథలు వ్రాయడం చాలా రోజుల క్రితమే మొదలుపెట్టినా, ఈ మధ్య రెండు మూడు అచ్చు కావడంతో ఉత్సాహం వచ్చింది. నా ఆలోచనలకు అంతరాయం కలిస్తూ, ఎదుటి సీట్లోని పసిబిడ్డ ఏడవసాగింది. అటుకేసి చూశాను. పాల సీసా నోట్లో వుంచగానే ఏడుపు ఆపేసింది. నా దృష్టి ఆ ఇద్దరిమీదే వుంది. తండ్రీ కూతురు కావచ్చు, లేదా మామ, కోడలు అయినా కావచ్చు. వాళ్ళ గురించి ఏమైనా ఊహిస్తే? కథ రాసినా, మానినా కొంత టైమ్ పాస్ అవుతుంది.

మళ్ళీ మోచేత్తోపొడిచింది లలిత నన్ను. నాకైతే కోపం వచ్చింది- "ఏమిటే వెధవ సైగలూ నువ్వూను, నోటితో చెప్పలేవూ?" అని మండిపడ్డాను.

"అదికాదే! బోరుగా వుంది. కాస్సేపు పేక తీసి తురపు ఆడుకుందామా?" అంది.

ఈ ఆలోచన కూడా బాగానే వుంది అని ముగ్గురమూ కూర్చున్నాం. అటుగా వెళ్తున్న ఓ పెద్ద మనిషి పేక ఆడుకుంటున్న మమ్మల్ని చూసి "అబ్బే! ఆడ పిల్లలుకూడా చెడిపోయారండీ! లేకపోతే పేకాట...." అంటూ కామెంటు చేశాడు. నేను వెంటనే జవాబు చెప్పాలని ప్రయత్నించానుగానీ మా లక్ష్మి అడ్డుకుంది! దానికి సహనం ఎక్కువలెండి.

డబ్బులుపెట్టి పేక ఆడి పెళ్ళాంనగలూ, ఆస్తులూ తగలేసే మొగాళ్ళంటే నాకూ అసహ్యమేకానీ, ఇలా టైమ్ పాస్‌కి ఆడుకోవడంలో తప్పులేదని నా అభిప్రాయం.

మా ముందు సీట్లోని అరవావిడ మేం ముగ్గురమూ తెలుగు మాట్లాడుతున్నందున తెలుగులోకానీ – మద్రాస్ స్టేషన్లో నేను పోర్టరుతో అరవంలో మాట్లాడటం ఆవిడ విన్నది కనుక కనీసం అరవంలోకానీ – మాతో మాటలు కలుపుకోకపోవడం వల్ల ఆమె కాస్త రిజర్వ్‌డ్ అనీ, తెలుగు రాదనీ- నిర్ణయించుకున్నాను.

ముక్కలు పంచుతూ – మా మిత్రద్వయంతో అన్నాను—


"ఆ ఎదురుగావున్న అరవ కుటుంబం మీద ఓ కథ అల్లేను. వింటారా?" అని.

లక్ష్మి సవాలు చేసింది—

"వాళ్ళని ఓ గంటసేపు చూస్తే ఎవరయినా అల్లగలరు కథ." అంది. వాళ్ళిద్దరూ కథలు రాయడం అన్న విషయం జోలికి పోరు. అలాంటిది నన్ను తక్కువ చేస్తారా అన్పించింది. అందుకే అన్నాను.

"సరే! ఒకగంట టైము. వాళ్ళనిగురించి మన ముగ్గురిలో ఒక్కొక్కరు ఒక్కొక్క కథ చెప్తారు. ఆ తర్వాత ఆమెను కదిపి ఆవిడ వివరాలు కూపీ తీద్దాం. మన ముగ్గురిలో ఎవరు చెప్పినకథ, ఆమె కథకు దగ్గరగా వుంటుందో వాళ్ళు పందెంలో గెల్చినట్లు. ఓడిపోయిన ఇద్దరూ గెల్చిన వాళ్ళకు పార్టీ ఇవ్వాలి."

లలితకూడా అంగీకారంగా తల ఊపింది. "ఏం పార్టీ?" అని అడిగింది. లక్ష్మి జవా



ఇచ్చింది. "ఏంవుంది? ఓ సాయంత్రం ముగ్గురమూ సినిమాకు వెళతాం. ఓడిపోయిన వారిలో ఒకరు హోటల్ ఖర్చు భరిస్తే. మరొకరు సినిమా ఖర్చు భరిస్తారు. నెగ్గిన వాళ్ళు మాత్రం పైసా ఖర్చుపెట్టరు."

అందరం అంగీకరించాం. పేకాట మానేసి ముగ్గురమూ దీర్ఘాలోచనలో పడిపోయాం.

ఈసారి వాళ్ళని పరీక్షగా చూశాను. ఆయనకు అరవైఏళ్ళ వయసుంటుంది. సన్నగా వున్నాడు. లుంగీమీద పొడుగు చేతుల లాల్చీ వేసుకుని, భుజంమీద వంగపండు రంగు కండువా ధరించేడు. దళసరి కళ్ళద్దాలు అస్తమానం సరిచేసుకుంటున్నాడు. నేను చూస్తుండగా జేబులోంచి ముక్కుపొడుం డబ్బా తీసి కాస్తపొడి ముక్కులో దట్టించేడు.

ఇక, ఆవిడ! అతని పక్కనే కూర్చుని భుజంమీంచి జారిన పచ్చరంగు చీరపైట సరిచేసుకుంటోంది. తెల్లని జాకెట్ ధరించింది. మట్టెలు, సూత్రాలు, ఆమెకు పెళ్ళి అయినట్లు తెలుపుతున్నాయి. రెండు చేతులకూ డజను చొప్పున ఎర్రగాజులు వున్నాయి. ఒళ్ళోని పాపను సముదాయిస్తోంది. ఆమె కళ్ళలో ఏదో దిగులు దోబూచులాడుతోంది.

నా మదిలో ఓ కథ నిల్చింది.

రైలు ఒంగోలు చేరింది. తినాలి కనుక భోజనం చేశాం. రైలు మళ్ళా బయలుదేరింది.

"రెడీయేనా?" అడిగేను.

"ఓ" అన్నారు ఇద్దరూ.

"అయితే ముందు ఎవరు చెపుతారు?" అడిగేను నేను.

"ఒకటి రెండు కథలు రాసేవు గనుక, ముందు కథ నువ్వు చెప్పావు. కథల పుస్తకాలు తెగ చదువుతుందిగనుక లక్ష్మి ఆ తర్వాత కథ చెప్తుంది. ఆఖరున నేను." అంది నిర్ణయం చేస్తూ లలిత.

గొంతు సవరించుకుని నేను మొదలుపెట్టేను—

"మీలో ఎవరైనా ఆమెకు ఆయన తండ్రి అనిగానీ, మామగారనిగానీ, అనుకుంటే అది తప్పే. ఆయన ఆమెకు "చిత్తప్ప" అంటే "చిన్నాన్న" చిన్నప్పటి నుంచీ ఆమె ఆయన దగ్గరే పెరిగింది. ఆమె తండ్రి ఓ ఫ్యాక్టరీలో మెకానిక్‌గా వుండేవాడు. దురదృష్టవశాత్తూ ఓ ప్రమాదంలో ప్రాణాలు పోగొట్టుకున్నాడు. కంపెనీవాళ్ళు కొంత సొమ్ము ఇచ్చేరు. వాళ్ళకి ఒక్కత్తే కూతురు, ఈ చిన్నాన్నకూడా అదే వూళ్ళో ఉద్యోగం చేస్తున్నారు. అన్నగారు పోయాక వదిన ఒక్కత్తే పిల్లను పెంచుకుంటూ కాలం గడుపుకోలేదని, తన దగ్గరకు తెచ్చుకున్నాడు. ఇదంతా అన్నగారి మీద వున్న గౌరవం వల్ల చేసేడు. కానీ ఈ చిన్నాన్నకు అప్పుడే పెళ్ళి అయింది. ఆ కొత్తభార్యకు వీళ్ళిద్దరూ కూడా ఆ ఇంట్లో వుండటం నచ్చలేదు. కొత్త కాపురంలో ఈ గోల ఎందుకని అభిప్రాయపడింది. అటు

సంప్రదాయ మాధురి

## మందార మకరందాలు

**శ్లో॥ ఆశాయా దాసాయే దాసాస్తే సర్వలోకస్య।**
**ఆశా దాసీ యేషాం తేషాం దాసాయతే లోకః॥**

ఆశకు దాసులైనవారు లోకమునకంతకూ దాసులే. ఆశ ఎవరికి దాసి అవుతుందో వారికి లోకమంతా దాసీభూతమవుతుంది.

కంఠస్థం చేయాలి




సాహితీవనంలో నవజ్యోతి వారి నవీన నవలలు

జొన్నలగడ్డ లలితాదేవి నవలలు

| | |
|---|---|
| సంసార మాయ (ఆంధ్రజ్యోతి సీరియల్) ........ | 7.50 |
| మనిషి మమత (సౌజన్య సీరియల్) ........ | 6.00 |
| రాగ తరంగాలు ........ | 6.00 |
| స్వార్థం కోరిన త్యాగం ........ | 6.00 |

అవసరాల రామకృష్ణారావు నవలలు

| | |
|---|---|
| మేం చేసిన తప్పు మీరూ చేస్తారా? (యువ సీరియల్)..... | 7.50 |
| రామచిలక (జ్యోతి సీరియల్) ....... | 6.00 |
| శ్రీ జయప్రకాష్ నారాయణ్ రాజకీయ జీవిత చరిత్ర ... అజిత్ భట్టాచార్యజీ ... | 15.00 |
| మైంగిక విజ్ఞానం .....డా॥ జె. వీరస్వామి | 6.00 |

నవజ్యోతి పబ్లికేషన్స్
ఏలూరురోడ్
విజయవాడ-2

మీ దగ్గరి షాపులో కొనండి. లేదా మాకు రాయండి. ఏ రెండు పుస్తకాలకు M.O పంపినా పోస్టేజీ ఉచితం!

# ఉగాది వస్తూంది

వస్తున్నావా ఉగాదీ;
తెలుగువారికి నూతనత్వాన్నివ్వడానికి
వస్తున్నావా చైత్ర రథాన్నెక్కి;
వర్షాకాలంతో వచ్చిన

వాసన లింకా మాసిపోనే లేదు.
కళకళలాడే ధాన్యపు కళ్లాలతో
సంక్రాంతి సంబరాలు జరుగనే లేదు;
మొండి ఆయుష్షుతో మిగిలినవారి జీవనా నికి

ఉపాధి యింకా దొరకనే లేదు;
చిగురులు మెసవి కోయిలలు మత్తెక్కి కూయడానికి
మోడుబారిన మామిళ్లింకా చిగిర్చనేలేదు;
వేప పూవచ్చళ్లు చేయడానికి

విరిగి పడని వేపచెట్లు లేనే లేవు;
విరికన్నెల సౌరభాన్ని మధుకరు లాస్వాదించి

మత్తిల్లి ఝుంకారాలు చేయడానికి
బురదతో నిండిన పూపొదలింకా తలలెత్తనే లేదు;

నీరాజనాలతో నిన్నెవ్వరాహ్వానిస్తారని వస్తున్నావు?
ఒలికిపోయిన పాలకుండలో
ఏం పాముకుందామని
వస్తున్నావు ఉగాదీ!

అవున్లే —
చీకటి వెనుక వెలుగొస్తుందని
కష్టాల వెంట సుఖాలొస్తాయని - గుర్తుచేయడానికి
భూమిపై నున్నదేదీ క్షణకు శాశ్వతం కాదని

దేనిపై ఆశలు పెంచుకోరాదని
ఏ నాడున్న దానితో ఆనాడు తృప్తిపడాలని
కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలని-తెలియజెప్పడానికి
నిరాశతో క్రుంగిన తెలుగువారిని

ఆశావాదంతో ప్రగతి పథంలో అడుగిడ జేయాలని—
ప్రకృతి పంపిన రెండవ సందేశంగా
తరలి వస్తున్నావా ఉగాదీ!

—ఎం. చంద్రప్రభావతమ్మ

---

భార్యకు కష్టం కల్గించకుండా, ఇటు వదిన గారికి బాధ కల్గకుండా ప్రవర్తించాలని ప్రయత్నించేవాడు. ఈచిన్నాన్నతను ఎంత అడిగినాభర్త వైఖరిలో మార్పు వుండదని తోచిపిల్లిమీద, ఎలకమీద పెట్టి సాధించడం మొదలుపెట్టింది. వదినగారికి కష్టం కల్గి విడిగా వెళ్ళిపోతామని చెప్పినా, ఈ చిన్నాన్న అందుకు ఒప్పుకోలేదు. కొన్ని ఏళ్ళు గడిచాయి. చిన్నాన్నకు పిల్లలు కలుగలేదు. పిన్నికిమాత్రం ఓ బిడ్డను ఎత్తుకోవాలని మహా ఆశగా వుండేది. పూజలు, వ్రతాలు చేసింది. రాళ్ళకు, రప్పలకూ మొక్కింది. చివరి యత్నంగా పరీక్ష చేసిన డాక్టరు ఆమె గొడ్రాలనీ, పిల్లలు పుట్టే అవకాశం శూన్యమనీ, ఏ ఆపరేషనూ కూడా పనిచెయ్యదనీ చెప్పేసరికి నిరాశపడిపోయింది ఆవిడ. ఏ జన్మలోని పాపమోగదా అని వాపోయింది. రాను రాను ఆమె వైఖరిలో మార్పు వచ్చింది. తోడికోడలు బిడ్డనే తన బిడ్డగా భావించుకుని పెంచసాగింది. కొన్నాళ్ళకు తోడికోడలు చనిపోయినా ఆ లోటు తెలియనీకుండా పెంచి పెద్ద చేశారు. ఈ చిన్నాన్న దంపతులు. ఆ అమ్మాయికి యుక్తవయసు రాగానే ఓ బుద్ధిమంతుడైన కుర్రాడికి ఇచ్చి పెళ్ళిచేశారు. ఆ అబ్బాయికి హైదరాబాదులో వుద్యోగం. ఈ చిన్నాన్న గారు ఈ అమ్మాయిని ఆమె భర్త దగ్గర దింపడానికి ఇప్పుడు హైదరాబాదు వెళ్తున్నారు. చిన్నాన్నకు దూరం అవుతున్నా నన్న దిగులే ఆ పిల్ల కళ్ళలోవుంది."

కథ ముగించి, ఇద్దరి వంకా చూశాను. ఇద్దరూ "బాగుం"దన్నట్లు తలవూపారు.

"లక్ష్మీ! నీ వంతు—" అన్నాను.

లక్ష్మి మొదలుపెట్టింది - "వాళ్ళిద్దరూ మామా కోడళ్ళు. ఆయన కొడుకు హైద్రాబాదులో పని చేస్తున్నాడు. పెళ్ళి చేసుకునే సమయంలో ఆ ప్రబుద్ధుడికి ఈ విడలో లోపం ఏమీ కన్పించలేదు. కానీ వాళ్ళ ఆఫీసులో పని చేసే స్టెనోతో ఈవిడని పోల్చుకొని నిరాశపడి, ఓ బిడ్డకూడా వున్నదన్న జ్ఞానం లేకుండా భార్యకు విడాకులిచ్చి ఆ స్టెనోగార్ని పెళ్ళి చేసుకుంటానన్నాడు. అది విని ఏడుస్తూ మామగారి దగ్గరకు మద్రాసుపరిగెత్తుకు వచ్చింది ఈ అమ్మాయి. తల్లి దండ్రుల కన్నా, మామగారే ఈ విషయంలో సహాయపడగలరని ఎంచి తన గోడు చెప్పింది. ఆ మామగారు అగ్గిమీద గుగ్గిలం అయి—"ఆ వెధవకి అంత ధైర్యమా? నిన్ను ఎలా కాదంటాడో చూస్తాను" అని ఆవిడని వెంటబెట్టుకుని కొడుకు దగ్గరకు బయలుదేరాడు. భవిష్యత్తు ఏమి అవుతుందో అన్న భయం, దిగులుతో ఆమె కళ్ళు బెదురుతున్నాయి."

"ఇదికూడా బాగానే వుంది" అనుకున్నాను. ఓ నిముషం తర్వాత "వినండి" అంటూ లలిత మొదలుపెట్టింది.

"వాళ్ళిద్దరూ తండ్రి కూతుళ్ళు. కూతుర్ని పురిటికని తీసుకువచ్చి, పురుడు పోసి మూడోనెల వచ్చేదాకా తన దగ్గరే వుంచుకుని ఇప్పుడు అల్లుడి దగ్గరకు తీసుకు వెళుతున్నాడు కూతుర్ని. కథ ఇంత మాత్రమే అయితే, ఆవిడ కళ్ళలోని దిగులుకు అర్థంలేదు. ఇంకా వుంది. ఈవిడ భర్త కాస్త మూర్ఖత్వం వున్నవాడు. అతడు కొడుకు కావాలని ఆశపడేవాడట. కానీ కూతురు పుట్టింది. ఆ వార్త విని విచారించాడు భర్త. బిడ్డ పుట్టి నాల్గు నెలలయినా చూడ్డానికి రాలేదు. ఆడపిల్లను కన్నదన్న కోపంతో. నెల లోపులో బారసాలకు రమ్మని రాస్తే- 'నో బారసాల. నో గీరసాల' అని వుత్తరం రాసేడట. పైగా మామగారికి ఉత్తరం రాశాడట- "మీ అమ్మాయి మీద నాకు కోపంగా వుంది. కొడుకు కావాలీ అంటే కూతుర్ని కంది" అని. ఇన్నాళ్ళయినా భర్త మనసు మారనందుకూ, తనని చూడనందుకూ ఆ పిల్ల మనసు కష్టపడింది. పుట్టింట్లో మాత్రం ఎన్నాళ్ళని వుంటుంది? అందుకే ఇపుడు తండ్రితో బయలుదేరింది భర్త దగ్గరకు. రేపు ఆ భర్త ఏమంటాడో అని ఆమె దిగులుపడుతోంది—"

—"ఛ! ప్రపంచంలో ఇలాంటి మూర్ఖులు వుంటారా? కూతుర్ని, కొడుకుని కనడం అన్నది మన చేతిలో వుందా? అదేదో ఆ పిల్ల తప్పు అయినట్లు నిందించడం ఏమిటి?" అని క్రాస్ చేశాను.

లక్ష్మి సమర్థించింది - "అలా అనకు. అలాంటి వాళ్ళు వున్నారో లేరో నాకు తెలియదుకానీ, వుండడానికి అవకాశం వుంది. మూర్ఖుల్లో కూడా పలు రకాలు—"

నిజమేనని తల వూపాను.

మేం మా కథలు ముగించి చూసేసరికి ఆ అరవావిడా, ముసలాయనా నిద్రపోతు

న్నారు. కనుక తెల్లవారితేనేగానీ ఆవిడతో మాటాడటం కుదరదు.

"మన కథలో ఆవిడ భర్త హైద్రాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నట్టు చెప్పారు గదా? వీళ్ళు హైద్రాబాదే వెళ్తున్నారని మీకు ఎలా తెల్సు?" అని అడిగేను.

వెర్రిమొహం వేశారు ఇదరూ.

"లేదులే! వాళ్ళు హైద్రాబాదే వెళ్తున్నారు. టి సి.కి టిక్కెట్లు చూపించేటప్పుడు ఓ టిక్కెటు చూశాను." అన్నాను తిరిగి.

మేం కూడా మా మా బెర్తులపై కునుకు తీశాం.

* * *

రైలు లేటుగా నడుస్తోంది. ఉదయం ఏడు గంటలకు కాజీపేట చేరింది. ఆ ముసలాయన ఓ చిన్న సూట్‌కేస్ తీసుకుని— "నేను రెండు రోజుల్లో వచ్చేస్తాను హైద్రాబాదు" అని ఆవిడతో అరవంలో చెప్పి దిగిపోయాడు. నాకు ఆశ్చర్యం వేసింది. అసలు ఇద్దరికీ ఏమీ సంబంధమే లేదేమో అని అనుకున్నాను.

ముఖాలు కడుక్కుని ఫాస్ట్‌ని బ్రేక్ చేశాం. ఆ తర్వాత రైలు కదలగానే ఆమెతో అరవంలో మాటలు కలిపాను కానీ ఆవిడ స్వచ్ఛమైన తెలుగులో ఇలా అంది—"నేను అరవదాన్నే అయినా తెలుగు బాగా వచ్చు. ఎందుకంటే మా తండ్రిగారి ఉద్యోగరీత్యా చాలా కాలం ఆంధ్రాలో వున్నాం—"

ఆవిడకు తెలుగు వచ్చునని విని ఆనందం కల్గినా, నిన్నరాత్రి మా మాటలు, కథలు ఆవిడ విన్నదేమోనని భయం కల్గిందినాకు. నా ఆలోచనలు పట్టించుకోకుండా ఇంకా ఇలా అంది.

"నా గురించి పందెం వేసుకోవడం, కథలు అల్లడం విన్నాను. విననట్లు నిద్ర నటించాను. నా అసలు కథ విని మి కథల్లో ఎవరి కథ నా దానితో పోలుతుందో తేల్చుకోండి."

మేం అలాగే చూస్తూండిపోయాం. ఓ నిముషం అయ్యాక ఆమె అన్నది.

"ఇంతవరకూ నాతో ప్రయాణం చేసినాయన నా తండ్రి కాదు. పినతండ్రి కాదు, మామ కాదు.ఆయన సాక్షాత్తూ మా ఆయన. నా మెడలో తాళి కట్టిన నా భర్త." అంది ఆమె తాళిని జాకెట్‌లోంచి తీసి పైకి చూపిస్తూ.

ప్రపంచం తల్లక్రిందులైనట్లు అన్పించింది నాకు.

సప్త సముద్రాలూ ఒక్కసారి పొంగినట్లు అన్పించిందట లక్ష్మికి.

వెయ్యి సూర్యులు ఒకేసారి ప్రకాశించి



కొత్త మామిడికాయ కొరికి తినిచూడు!

—ఫొటో : కె యస్. యన్. ప్రసాద్, నూజివీడు

ఈ భూమిని మాడ్చినట్లు అన్పించిందట లలితకి.

మా కళ్ళలోని ఆశ్చర్యాన్ని గ్రహించి తన కనుకొనల్లోని కన్నీటి ముత్యాల్ని కొనగోట తుడుచుకుంటూ అన్నది—

"అవును. ఇది నమ్మినా మానినా పచ్చి నిజం. నా తల్లి చిన్నతనంలోనే పోయింది. సర్వమూ తనే అయి పెంచాడు నాన్న. రెండో పెళ్ళి చేసుకోమని ఎవరు చెప్పినా వినని నాన్న, ఏమయిందో మరి హఠాత్తుగా రెండోపెళ్ళి చేసుకున్నాడు. ఆ సవతి తల్లి అందరిలాగే నన్ను రాచి రంపాన పెట్టేది. నా పెళ్ళి చూడకుండానే నాన్న కన్ను మూశాడు. ఏదో ఒక సంబంధం తెచ్చి నా పీడ వదల్చుకోవాలనుకున్న నా సవతి తల్లి కట్నం ఇవ్వనవసరంలేని ఈ రెండో పెళ్ళిచేసింది. పెళ్ళిమాని నా కాళ్ళమీద నేను నిలబడదామన్నా చదువు లేదు. మా ఆయన కూడా క్రూరుడే. మొదటి భార్య బ్రతికి వుండగానే. ఆమెకు పిల్లలు కలగలేదని ఆమెకు విడాకులు ఇచ్చి నన్ను పెళ్ళాడాడు. ఆ మొదటి భార్య పరీక్షలు చేయించుకుంటే ఆమెలో ఏ లోపమూలేదని చెప్పారట. అది విని ఆయన మండిపడ్డాడు — "లోపం నాలో వుందంటావా?" అని కానీ ఆయనలోనే లోపం వుందని నేనూ నమ్మాను.... ఇదుగో ఈ బిడ్డ నా కూతురు అంటే లోకం దృష్టిలో ఆయనకు పుట్టిన బిడ్డ. కానీ నిజం మాత్రం అది కాదు. ఈ రెండో పెళ్ళికీ, నా అసహాయత్వానికీ, ఆయన తన మొదటి భార్యకు చేసిన అన్యాయానికీ నా ఒళ్ళు మండి.




ఊరించే ఉగాది చట్నీ తయారీ

కత్తిరింపు చిత్రం : కోరా శ్రీనివాసరావు, ఎడ్లపల్లి

వామీద నాకే కోపం వచ్చి. ఆయనకు అన్యాయం చెయ్యాలన్న వెర్రి ఆవేశంతో ఒకసారి పుట్టింటికి వెళ్ళినప్పుడు నా బావతో కాలు జారాను. ఆ ఫలితమే ఈ పసికందు.

ఇది తన ప్రసాదమే అని ఆయనగారి భావం. ఆయన్ని మోసం చెయ్యడమే నా ధ్యేయం. అందుకే కిమ్మనలేదు. కూతురు పుట్టిన ఆనందంతో "నీకు ఏం కావాలి?" అని ఆయన అడిగినప్పుడు- "మీ పెద్ద భార్యను కూడా నాతోనే వుండనివ్వండి" అని కోరి గెలిచాను. ఇప్పుడు ఆమె కూడా మాతోనే వుంటుంది. నన్ను సరిగా చూడని సవితి తల్లి మీద నాకు ద్వేషం. నా యౌవనాన్ని నేల పాల్చేసిన ఆయని అంటే కసి. ఇవి రెండూ కలిసి దిగులుగా నా కళ్ళలో కాపురమున్నాయి. మేం వుండేది సికింద్రాబాదులో. ఆయన చుట్టాల పెళ్ళికి మద్రాసు వచ్చి ఇప్పుడు తిరిగి వెళుతున్నాం...."

ఆమె ఆగింది.

"మరి ఆయన అక్కడ దిగిపోయారేం?" లలిత అడిగింది.

"అక్కడ ఆయన తమ్ముడు వున్నారు. ఒకసారి చూసి వస్తానని దిగిపోయారు. నయం, ఆయనలేరు కనుకే మీతో ఇంత వివరంగా మాట్లాడగలిగేను."

"ఒక్క విషయం. ఈ బిడ్డ జన్మ వృత్తాంతం చాలా రహస్యమైనదిగదా! ముఖ పరిచయం మాత్రమే వున్న మాతో ఎలా చెప్పారు? ఇతరులకు తెలిస్తే ప్రమాదంకదూ!" అన్నాను.

"అంత ప్రమాదమేమీలేదు. నా కథ చెబుతూ అన్నీ చెప్పేశాను. మీరు ఈ విషయం ఆయనతో చెప్పినా ఆయన నమ్మరు. అయినా మీరు అంత పని చెయ్యరని ఎందుకో నాకు నమ్మకం కల్గిందికనుకే దాచుకోలేదు" అంది ఆవిడ.

"క్షమించండి. మీ మనసుకు నొప్పి కల్గించాం. కన్పించిన అందరి మీదా కథలు అల్లాలని అనుకోవడం పొరపాటు. అన్యధా భావించకండి" అన్నాను క్షమాపణగా.

"లేదు - ఫర్వాలేదు -" అంది ఆమె.

మేం ముగ్గురమూ ఒకళ్ళని మించిన ఒకళ్ళం వాగుడు కాయలమైనా. ఆ తర్వాత ఆమెతో మాలో ఎవ్వరమూకూడా మాట్లాడలేకపోయాం.

సికింద్రాబాదు స్టేషన్ రాగానే. ఆమె చిరునవ్వుతో మా నుంచి శలవు తీసుకుని దిగిపోయింది.

"ఒసేవ్! భర్తమీద ఎంత కోపంఉన్నా. పరాయి మొగాడి పంచన చేరినదే కాకుండా అదో గొప్పలాగ చెప్పుకునే వాళ్ళు కూడా వుంటారంటావా?" లక్ష్మి అడిగింది.

ఆ అడిగింది నన్నో. లలితనో తెలియక ఇద్దరమూ మాట్లాడలేదు. తర్వాత నేనే అన్నాను:

"అడగడం ఎందుకే? అలాంటి మనిషిని ఇప్పుడే కలిశావుకదా! ఇంకా ఎందుకు సందేహం?"

"ఏమోనే బాబు! నేనుకూడా ఆవిడిచ్చిన షాక్ నుంచి ఇంకా తేరుకోలేదు." లలిత అంది.

మౌనం వహించాను.

రైలు నాంపల్లి చేరడంతో అందరమూ దిగాం. లలితని సాయంత్రం కలవమని చెప్పి. లక్ష్మితో ఆటోలో ఇల్లు చేరాను.

కానీ....ఆవిడని ఈరోజుకూడా మర్చిపోలేదు. ఇన్ని సంవత్సరాలు గడిచినా.

ఆమె రూపం ఇప్పటికీ నా కళ్ళముందు మెదులుతుంది. అప్పుడప్పుడు సికింద్రాబాదు రైలే స్టేషన్ చూసినప్పుడు ఆమె కథంతా గుర్తుకు వస్తుంది. ★

